ANDHRA BHOOMI Regd. No. H/SD-6.
SECUNDERABAD, ANDHRA PRADESH

Grams "BHOOMI"
Office: Three Lines—72126
Phone: Editorial—72127

ఉదయం * *

Largest Circulated Telugu Daily Published from the Capital

STATE INFORMATION CENTRE ANDHRA PRADESH HYDERABAD

బ్రహ్మాండమైన పండుగ అమ్మకాలు
ప్రముఖ మిల్లుల
అన్ని రకాల సూటింగులు. షర్టింగులు
డ్రెస్ మెటీరియల్స్‌పై పెద్ద డిస్కౌంట్
ఛోటాయ్ ట్రేడింగ్ కంపెనీ
జుబ్లీ పోస్టాఫీసు ఎదుట.
పత్తర్‌గట్టి. హైదరాబాదు. ఫోను 41482
సాధనా పెక్స్‌టైల్ మిల్స్ (వి) లిమిటెడ్
బొంబాయి వారి ప్రత్యేకింపబడిన షోరూమ్

ఆంధ్రభూమి

ఎడిటర్ : గో రా శా స్త్రి

113524

సుగుణ మోటార్సు అండ్ పంపులు
ఒకసంవత్సరంగ్యారంటీ * ఫోన్ 74808
SUGUNA
వకిటీలనుచూసి మోసపోకండి
ది సన్ యింజనీరింగు కంపెనీ
138 రాష్ట్రపతిరోడ్డు, సికింద్రాబాదు-3

సంపుటి : 15 సంచిక 335 * సికిందరాబాద్ 6-9-1975 శనివారం * 6 పేజీలు 25 పైసలు

ఉపాధ్యాయుల వేతనాలు, స్థితిగతులు మెరుగుపరచాలని రాష్ట్రాలకు సూచన

మేధావులను ఆకర్షించనినాడు ప్రమాణాలు దిగజారక తప్పదని రాష్ట్రపతి హెచ్చరిక

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 5

ఉపాధ్యాయుల వేతనాలు పెంచి, ఉద్యోగ పరిస్థితులను మెరుగుపరచడానికి రాష్ట్ర ప్రభుత్వాలు తమకు సాధ్యమైనంతవరకూ కృషి చేయవలసినదిగా రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమద్ నేడు విజ్ఞప్తి చేసారు.

ఉపాధ్యాయుల ఉద్యోగ పరిస్థితులను మెరుగుపరచకపోతే ప్రతిభ గల వారందరూ ఇతర వృత్తులకు వెళ్ళిపోతారని, దానివల్ల విద్యా ప్రమాణాలు పతనంకాక తప్పదని రాష్ట్రపతి అన్నారు.

ఉపాధ్యాయ దినోత్సవాలను ప్రారంభోత్సవంచేస్తూ, రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమద్ నేడువలసిన ప్రతిభగల వారిని ఉపాధ్యాయ వృత్తికి ఆకర్షించడం సమాజ్ఞపయోజనాల దృష్ట్యా అవసరమన్నారు.

క్లిష్టసమయాలలో అధ్యాపకులు కూడా నిర్వహించవలసిన బాధ్యతలు ఎన్నో ఉన్నాయని ఆయన అన్నారు.

టీచర్ల సంక్షేమ నిధికి విరివిగా విరాళాలు ఇవ్వాలని ప్రజలకు రాష్ట్రపతివిజ్ఞప్తి చేసారు.

టీచర్ల దినోత్సవ ప్రారంభ సభకు గవర్నర్ శ్రీ ఓబుల్‌రెడ్డి అధ్యక్షతవహించారు. అనేక మంది టీచర్లు, విద్యాశాఖ అధికారులు సభకు హాజరైనారు.

అధ్యాపక దినోత్సవాలు జరపడానికి రెండు ప్రయోజనాలున్నాయని ఆయన అన్నారు.

మన అవసరాలకు పరిస్థితులకు పరిపోయే విద్యా విధానాన్ని రూపొందించుకోవాలన్నారు. విద్యా విధానంలో మార్పులు తీసుకురావలసిన ప్రాథమిక బాధ్యత టీచర్లపైనే ఉన్నదని రాష్ట్రపతి అన్నారు.

దేశపునర్నిర్మాణ కృషికి భావితరాలను తీర్చి దిదవలసిన వారు టీచర్లు. వారిపై ఎంతో ఉత్కృష్టమైన బాధ్యత పెట్టినవారిని ఆచార్యులు అంటున్నామేకాని అధ్యాపక వృత్తికి ఇవ్వవలసిన గౌరవం గుర్తించు ఇవ్వడంలేదని వారి జీవనపరిస్థితులు మెరుగుపరచడానికి చేయవలసినది ఇంకా ఎంతోఉన్నదని శ్రీ అహ్మద్ అన్నారు.

మాజీరాష్ట్రపతి శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణన్‌కు నివాళులర్పిస్తూ రాష్ట్రపతి తమ ప్రసంగం ప్రారంభించారు.

పిల్లలను పెంచడంలో తల్లులకు ఎంత బాధ్యత ఉన్నదో టీచర్లకుకూడా అంత బాధ్యత ఉన్నదని ఈ విషయాన్ని అధ్యాపకులు కూడా గుర్తించాలని రాష్ట్రపతి అన్నారు.

గవర్నర్ శ్రీ ఓబుల్‌రెడ్డి తమ అధ్యక్షోపన్యాసంలో ఉపాధ్యాయులు క్రమశిక్షణ చిత్తశుద్ధితో విధి నిర్వహించాలని ఉద్బోధించారు.

కష్టాలలో ఉన్న టీచర్లపట్ల సరిగా పోషించలేరని. వారి ఉద్యోగ పరిస్థితులు మెరుగుపరచాలని గవర్నర్ అన్నారు. విద్యార్థులలో జాతీయ దృక్పథం [illegible] లని. ఉత్తమ పౌరులు [illegible] దిద్దాలనీ ఆయన అన్నారు.

విద్యామంత్రి శ్రీ మండలివెంకటకృష్ణారావు రాష్ట్రపతికి స్వాగతం చెబుతూ ఉపాధ్యాయ స్థితిగతులు మెరుగుపరచడానికి గైకొంటున్నవివిధ చర్యలను వివరించారు.

హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి శ్రీ గోపాలరావు ఎక్కోటే మాట్లాడుతూ సంఘంలో మార్పులు తీసుకురావడానికి ఉపాధ్యాయులు తోడ్పడాలన్నారు.

హైదరాబాద్ జిల్లా పరిషత్ చైర్మన్, ఉత్సవాల నిర్వహణ కమిటీ ఉపాధ్యక్షులు శ్రీ బోజరెడ్డి వందన సమర్పణ చేసారు.



నగరంలో ఈ నెల 5 న ఉపాధ్యాయ దినోత్సవ సభకు ప్రారంభోత్సవం చేస్తున్న రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ సభకు అధ్యక్షత వహించిన రాష్ట్ర గవర్నర్ శ్రీ ఎస్. ఓబుల్‌రెడ్డి. విద్యామంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు. పౌర కమిటీ అధ్యక్షుడు శ్రీ గోపాలరావు ఎక్కోటేలను కూడా ఈ చిత్రంలో చూడవచ్చు.

చక్కెర, వనస్పతికి సోల్ ఏజెన్సీల నియామకంపై ఐదేళ్ళపాటు నిషేధం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 5

వంటదార వనస్పతి అమ్మకానికి సోల్ ఏజెన్సీల నియామకంపై అయిదేళ్ళపాటు నిషేధం విధిస్తూ కంపెనీల చట్టం అమలు బోర్డు నేడొక ఉత్తర్వు జారీ చేసింది. ఈ నిషేధం వెంటనే అమలులోకి వస్తుంది. దేశంలో వంటదార వనస్పతులకు ఉత్పత్తిని మించిన గిరాకీ ఉన్నందున వీటికి గిరాకీని సృష్టించే అవసరం లేదనీ అందుచేత సోల్ ఏజెన్సీల నియామకం అనవసరమనీ భావించి ఈ నిషేధాన్ని విధించారు. ఈ నిషేధంవల్ల చక్కెర, వనస్పతుల ధరలు తగ్గుతుందని దీనివల్ల సబ్సిడీ వ్యయం తగ్గుతుందని అంచనా వేసారు. ఈ ఉత్తర్వులో ప్రభుత్వం స్పష్టంగా తెలిపింది.

వరద బాధితులకు సహాయార్థ నిధుల సేకరణకు కమిటీ

హైదరాబాద్, సెప్టెంబర్ 5 (యు.ఎన్.ఐ)

ఒరిస్సా, బిహార్ రాష్ట్రాల వరద బాధితుల సహాయార్థం నిధులను సేకరించేందుకై, రాష్ట్ర కార్మికమంత్రి శ్రీ టి. అంజయ్య ముఖ్య పోషకుడుగా, పౌరుల స్వచ్ఛంద సహాయకమిటీ ఒకటి రూపొందింది.

ప్రముఖ నాట్యకళాకారిణి శ్రీ కపిలా ఈశ్వర్ ఈ కమిటీకి అధ్యక్షురాలు. వాజిద్ హుసైన్, నూర్ మొహమ్మద్ సేట్ కార్యదర్శులు.

కాంగ్రెస్ శాసనసభ్యురాలు కుమారి ఎం. కమల తన నెలజీతంలో సగం అంటే 800 రూపాయల మొత్తాన్ని ఒక దానిని బిహార్ ముఖ్యమంత్రికి అందజేయవలసిందని కోరుతూ ముఖ్యమంత్రి శ్రీ జింగం పెంగలరావుకు నిన్న అందచేశారు.

జగజీవనరామ్ హంగేరీ ప్రయాణం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 5 (యు.ఎన్.ఐ)

కేంద్ర వ్యవసాయమంత్రి శ్రీ జగజీవనరామ్ 7 రోజుల పర్యటన కార్యక్రమంలో సోమవారంనాడు హంగేరీ వెళ్లారు.

ఉభయదేశాల మధ్య వ్యవసాయం తదితర రంగాలలో ఆర్థిక, వైజ్ఞానిక, సాంకేతిక సహకారాలనికి ఒప్పందానికై శ్రీ జగజీవనరామ్ హంగేరీ నాయకులతో చర్చలు జరుపుతారు.

వృక్షాల పెంపకం, పూలతోటల పెంపకం, సంస్థ, కూరగాయల ఉత్పత్తి, కోళ్ల, చేపల పెంపకం, పశుగణాభివృద్ధి ఇత్యాది విషయాలపై ఉభయదేశాల మధ్య సహకారాన్ని బలపరిచే చర్యలకు ఒప్పందాలు కుదుర్చుకొనడం జరుగుతుంది.

వృక్షాల రక్షణకు చర్యలు, ఆహార, మాంసాహారాలను నిలువచేసే పద్ధతులపై కూడా ఉభయదేశాలమధ్య చర్చలు జరుగుతాయి.

పొగాకు బోర్డుకు స్పెషల్ ఆఫీసరు నియామకం

కేంద్ర మంత్రి ప్రకటన

గుంటూరు, సెప్టెంబర్ 5 (పి. టి. ఐ)

గుంటూరులో ఏర్పాటు చేయనున్న పొగాకు పరిశ్రమ అభివృద్ధి బోర్డుకు అతి త్వరలో ఒక స్పెషల్ ఆఫీసరును నియమించే విషయం కేంద్ర వాణిజ్య శాఖ యోచిస్తున్నదని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ కె. రఘురామయ్య ఇటీవల ఇక్కడ ఒక పత్రికా గోష్ఠిలో చెప్పారు. ఈ బోర్డుకు సభ్యులుగా ఇప్పటికే పార్లమెంటు సభ్యులను ఎన్నుకోవడం జరిగిందనీ త్వరలోనే ఇతర సభ్యులను విడుదుమింద గవర్నరనీ ఆయన చెప్పారు. ఈ బోర్డు ఈ పొగాకు సంవత్సరం నుండే పని చేయడం ప్రారంభించగలదనే ఆశాభావాన్ని ఆయన వెలిబుచ్చారు. శ్రీ రఘురామయ్య మూడు రోజుల పాటు గుంటూరు జిల్లాలో పర్యటించారు.

సహాయనిధికి ఎరువుల సంస్థ సిబ్బంది విరాళం

న్యూఢిల్లీ, సెప్టెంబరు (యు.ఎన్.ఐ)

జాతీయ ఎరువులసంస్థ అధికారులు సిబ్బంది ఒకరోజు వేతనాన్ని ప్రధాని జాతీయసహాయనిధికి విరాళంగా ఇచ్చారు

పోర్టుపై హత్యాయత్నం

శాక్రమెంటో, కాలిఫోర్నియా, సెప్టెంబర్ 5 (ఎ.పి)

అమెరికా అధ్యక్షుడు జెరాల్డ్ ఫోర్డ్‌ను హత్య చేయాలనే యత్నంలో 27 ఏళ్ళ మహిళ ఫోర్డుకు అతి దగ్గరగా వచ్చి పిస్టల్‌ను గురి చేయబోగా పోర్డు రక్షకులు వెంటనే దానిని ఆమె నుండి లాగివేసి ఆమెను అరెస్టు చేశారు.

తనపై గురి చేసిన పిస్టల్‌ను పోర్డే ముందుగా చూచి ప్రక్కకు జరిగారనీ ఇంతలో రక్షకులు ఆమె నుండి పిస్టల్‌ను లాగివేశారని చూచిన వారు చెప్పారు.

సేత్నాకు డాక్టరేట్

బొంబాయి, సెప్టెంబరు 5

భారత సాంకేతిక శిక్షణ సంస్థ (ఐ.ఐ.టి) నేడికక్కడ అణుశక్తి కమిషన్ చైర్మన్ శ్రీ హెచ్. ఎన్. సేత్నాకు విజ్ఞాన శాస్త్రంలో డాక్టరేట్ పట్టాన్నిచ్చి గౌరవించింది. ఈసంస్థ అధ్యక్షులు బాబా అణుపరిశోధన కేంద్రం డైరెక్టర్ శ్రీ ఆర్. రామన్న ఈ పట్టాను శ్రీ సేత్నాకు సమర్పించారు. అణుశక్తానం సాంకేతిక విజ్ఞాన రంగాలలో సేత్నా కృషికి గుర్తింపుగా ఈ పట్టానిచ్చారు.

ఒప్పందంపై ఈజిప్టు ఇజ్రేల్ సంతకాలు

జెనీవా, సెప్టెంబర్ 5

ఇజ్రేల్, ఈజిప్టు దేశాలు నిన్న సినాయ్ ఒప్పందంపై సంతకాలుచేశాయి. క్లుప్తంగా 11 నిముషాలలోనే ముగిసిన ఈ కార్యక్రమంలో రష్యా, అమెరికాలు రెండూ పాల్గొనలేదు.

ప్రజాస్వామ్యాన్ని పటిష్ఠం చేయడంలో విద్యావంతుల బాధ్యత

ఉపాధ్యాయుల బృందాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ ప్రధాని వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5 (పి.టి.ఐ)

అత్యవసర పరిస్థితి చిరకాలం కొనసాగుతుండాలనిఅనుకోవడం లేదని ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ అన్నారు.

"ఉపాధ్యాయ దినోత్సవం" సందర్భంగా దేశం నలుమూలలనుండి వచ్చిన ఉపాధ్యాయుల బృందం నేటి ఉదయం ప్రధానిని ఆమె నివాసగృహంలో కలుసుకున్నప్పుడు వారి సమక్షంలో మాట్లాడుతూ ప్రధాని అత్యవసర పరిస్థితిని ప్రకటించడానికి కారణాలను వివరించారు.

"ఎటువంటి నిర్బంధాలు ఉండటం మాకు ఇష్టంలేదని"హడా ఆమె అన్నారు. అయితే నిర్బంధాలు లేవుగనుక కొంతమంది అన్నప్పుడు దేశానికి ఎంతో నష్టం కలిగించే విధంగా దుర్వినియోగంచేస్తున్నా వనిరూడా ఆమె అన్నారు.

అత్యవసర పరిస్థితుల్లో జనంలో చాలా క్రమశిక్షణ ఏర్పడినది. ఈ క్రమశిక్షణ జాతి శాశ్వతలక్షణం కావాలి. ఇది జాతికి ఎంతైనా అవసరంఅని ఆమె అన్నారు.

పాశ్చాత్యులు విమర్శ

అత్యవసర పరిస్థితులు అమలు పరచినందుకు పాశ్చాత్య దేశాల వారు మనపై చేస్తున్న విమర్శను గురించి ప్రస్తావిస్తూ ప్రధాని ఆదేశాలే అంతకుముందు చేసిన ఉదాహరణను మనకు గుర్తుచేస్తూ ఉండే వారని అన్నారు. కాని చైనాలో ప్రజాస్వామ్యం లేదు అని ఆమె అన్నారు.

ప్రసంగంలో ప్రజాస్వామిక దేశాలని చెప్పుకుంటూ కూడా నియంతకి అటువంటివి కాని దేశాలెన్నో ఉన్నాయని ఆ దేశాల పాలకులు బహిరంగంగా చేస్తున్న పనులను బట్టి చూస్తే ఈ విషయం స్పష్టమవుతుందని ఆమె అన్నారు. కాని భారత దేశంలో అలాటివి జరగడం లేదన్నారు.

ఈ దేశాలే భారత దేశాన్ని వీడువిక్కిన నప్పుడల్లా విమర్శిస్తూ ఉన్నాయి. వారు గాంధీ మహాత్ముని పేదుర్చించాడు. అనా హల్‌లాల్ నెహ్రూను విమర్శించారు. భారతదేశంఎప్పటికీ స్వాతంత్ర్యం పొందజాలదన్నారు. అయితే ప్రతిసారి వారన్నదీ తప్పని రుజువైంది అని ప్రధాని అన్నారు.

ప్రతిపక్షాలు తమ బాడిపి కాంగ్రెస్ పార్టీ పైన, తన పైన కేంద్రీకరించినంత వరకు తాము ఏ చర్య తీసుకోవాలన్నా జంకానని. కాని వారి చర్యలు జాతి ఆత్మవిశ్వాసాన్ని క్రమశిక్షణను దెబ్బతీసి. అత్యంత ప్రమాదకరంగా పరిణమించే వరకు తాము చర్య తీసుకోకతప్పలేదని అన్నారు.

"వారు ఎన్నో అవరోధాలు సృష్టించారు పరిణామాల గురించి ఆలోచించకుండా ఇష్టం వచ్చినరీతిన ప్రవర్తించారు. జాతి ఆత్మహత్య చేసుకుంటున్నదా అన్నంతగా పరిస్థితి దిగజారిపోయింది. అందుచేత మేము చర్యతీసుకోవలసి వచ్చింది"

విశృంఖలత్వం కాదు

ప్రజాస్వామ్యమంటే విశృంఖలత్వం కాదని, కొన్నినియమాలను పాటించవలసి ఉంటుందని ప్రధాని అన్నారు.

ప్రజాస్వామ్యపు పేర దగ్గరనుండి పటిష్ఠంచేయాలన్నదే ఎల్లప్పుడూ తమ అభిమతమని ఆమె ఉపాధ్యాయులకుచెప్పారు. కాని ప్రజలు/అలోచించగలిగి, దేశానికి పిరిమ్మంచో తెలుసుకోగల స్థితిలో ఉన్నప్పుడే ఇది సాధ్యం అని అన్నారు.

విద్యావంతులందరిపైన, ప్రత్యేకంగా ఉపాధ్యాయులపైన ఈ విషయంలో ప్రత్యేక బాధ్యత ఉన్నదని. పాఠాలుబోధించినంత మాత్రానే అయిపోలేదు అని ఆమె అన్నారు.

ప్రజాస్వామ్యమంటే పరిపాలనా నిర్వహణలో ప్రజాభీష్టానికి తావు ఉండాలి, జాతిని నిర్మించాలనుకునే వారి దారిలో అటంకాలు రాకుండా చూడవలసినబాధ్యత ప్రభుత్వంపైన ఉన్నదని ఆమె అన్నారు. పత్రికలు. ఎన్నికలు అనేవి ప్రజాస్వామ్యంలో భాగం. అయితే నిజమైన ప్రజాస్వామ్యంలో ప్రజాభీష్టానిదే పైచేయిగా ఉండాలి.

20 సూత్రాల పథకాన్ని గురించి మాట్లాడుతూ ప్రధాని అనివెంటనే అమలు జరగవలసిన అంశాలలో కొన్ని మాత్రమే నని. అయితే అవిచేసేటం ప్రభుత్వం కార్యక్రమంగా మాత్రమే మిగిలిపోకుండా ప్రజలు వాటి అమలులో భాగస్వామ్యం వహించవలసిన్నదని అన్నారు.

అస్పృశ్యత, కట్నంతీసుకోవడం, బాల్యవివాహాలు పరకట్నసమస్య ఇత్యాది అనేక సాంఘిక దురాచారాల ఉన్మూలనలో ఉపాధ్యాయులు నిర్వహించవలసిన బాధ్యత ఎంతైనాఉన్నదని ప్రధాని పేర్కొన్నారు. తనజీవితంపై ఉపాధ్యాయుల ప్రభావం విపరీతంగా ఉన్నదని ఆమె వెల్లడించారు.

ఈ ఉపాధ్యాయులు శ్రీ యు తు లు ముగురులెనర్జీ ఎం. పి., శ్రీ ఎన్.సి. పరశర్ ఎం.పి. నాయకత్వంలో ప్రధానిని కలుసుకున్నారు.

ప్రజాస్వామ్యాన్ని ప్రమాదంనుండి రక్షించినందుకు ప్రధానిని అభినందిస్తూ వారొక విజ్ఞాపనపత్రం సమర్పించారు.

ఢిల్లీ ఉపాధ్యాయుల సంయుక్త మండలి తమ సభ్యులందరిని ఒకరోజుజీతంబీహార్ వరదబాధితులకు విరాళంగా ఇవ్వాలని అదేశించింది.

రోడ్డు ప్రమాదంలో జర్నలిస్టు మృతి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5 (యు.ఎన్.ఎన్.)

యు.ఎన్.ఐ. వార్తాసంస్థలో చీఫ్ సబ్ ఎడిటర్, క్రీడల రచయిత శ్రీ ఎస్. ఎస్. ప్రకాష్ నేటి ఉదయం శక్తిగల వీల్లింగన్ అనువత్రలో మరణించారు. శ్రీ ప్రకాష్‌కు గత బుధవారంనాడు హ్యూమర్ ప్రమాదంలో తీవ్రంగా గాయాలు తగలగా ఈ అనువత్రలో చేర్చారు. ఈ సందర్భంగా శ్రీ ప్రకాష్‌కు అపరేషన్ చేశారు.అయితే ఆయనకు మరల స్పృహారాలేదు.. చివరికి నేటి ఉదయం 8 గంటలకు మృతి చెందారు.

మరి 25 వేల హెక్టార్లకు నీటిపారుదల సౌకర్యం

హైదరాబాద్, సెప్టెంబర్ 5 (యు.ఎన్.ఐ. పి.టి.ఐ)

రాష్ట్రంలో చిన్నతరహా నీటిపారుదల పథకాలను సత్వరంగా పూర్తి చేయడం ద్వారా మొత్తం 25,000 హెక్టారులకు నీటి పారుదల సౌకర్యం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తున్నదని నేడొక అధికార ప్రకటనలో తెలియజేశారు.

ప్రధాని ప్రకటించిన 20 సూత్రాల పథకం ప్రకారం దేశంలో అత్యధికంగా భూములకు నీటిపారుదల సౌకర్యం కలిగించవలసియున్న దృష్ట్యా సార్వమౌనంతో ఎక్కువ మూలకు నీటిపారుదల సౌకర్యం కల్పించడానికై చిన్న నీటిపారుదల విభాగం తీవ్రంగా కృషి చేస్తున్నదని ఆ ప్రకటనలో తెలియజేశారు.

మామూలుగా 2 కోట్ల 5 లక్షల ఖర్చుతో రాష్ట్రంలో 77 చిన్న నీటి పథకాలను ఈ సంవత్సరంలోగా పూర్తి చేయాల్సి ఉన్నదనీ, నీటివల్ల 3500 హెక్టార్లకు అదనంగా నీటి పారుదల సౌకర్యం ఎర్పడడమే కాక మరో 7992 హెక్టార్లకు కూడా నీటి పారుదలకు అవకాశాలు ఏర్పడతాయనీ ఆ ప్రకటనలో తెలియజేశారు.

కేంద్రం నుండి లభించే 5 కోట్ల 90 లక్షల ఖర్చుతో రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాలలోని పలు నీటి పారుదల పథకాలను పూర్తి చేయవలసి ఉన్నదని కూడా తెలియజేశారు.

వరదలవల పర్భనీ, నాందేడ్‌లో అసాధారణస్థితి

బొంబాయి, సెప్టెంబర్ 5 (యు.ఎన్.ఐ)

మూడు రోజులుగా భారీ వర్షాలవల్ల గోదావరి నదికి వరదలు సంభవించుటమరాట్వాడాలోని నాందేడ్, పర్భనీ జిల్లా కేంద్రాలలో ప్రజల జీవనం స్థంభించిపోయింది. వందలాది మంది సురక్షిత ప్రాంతాలకు తరలిపోయారు. పర్భనీ ప్రాంతంలోని అమరావతిలో కూడా దైనందిన జీవితం స్థంభించిపోయింది. పర్భనీ పట్టణంచుట్టూ వరదనీరు వ్యాపించి ఆ పట్టణం ఒక ద్వీపంలా తయారయ్యింది. బయట ప్రపంచం నుండి సమాచార సంబంధాలు తెగిపోయాయి.

సుడాన్‌లో తిరుగుబాటు విఫలమైనట్టు ప్రకటన

కైరో, సెప్టెంబర్ 5 (ఎ.పి)

ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి సైన్యాధికారులు కొంతమంది జరిపిన తిరుగుబాటును అణచివేసినట్టు సూడాన్ అధ్యక్షుడు జాఫర్ నుమేరీ నేడు ప్రకటించారు. ఈ తిరుగుబాటుదార్లకు ఒక గ్రామాన్ని అదుపులో ఉంచుకొనేంత బలంగంకూడా లేదని నుమేరీ తన ప్రకటనలో పేర్కొన్నాడు. ఈ తిరుగుబాటును ఒక గంటా నలభైమూడు నిముషాల కాలంలో అత్యంత సునాయాసంగా అణచివేసినట్టు నుమేరీ చెప్పారు.

తిరుగుబాటుదార్లు కొందరు ఓమ్‌దుర్మన్ రోపి సూడాన్ ఆకాశవాణి కేంద్రాన్ని స్వాధీనపరచుకొన్నారు. అయితే అసతి కాలంలోనే సూడాన్ సైన్యం ఆకేంద్రాన్ని తిరిగి తన స్వాధీనంలోకి తీసుకున్నది. అనంతరం అధ్యక్షుడు నుమేరీ రేడియోలో ప్రసంగించారు.

ఆఫ్రికా అంతటికీ పెద్దదేశమైన సూడాన్‌లో సాగుతున్న సాంఘిక ఆర్థిక అభివృద్ధి కార్యక్రమాలపాలను సాగకుండా చేయడానికి. అత్యంత పట్టుదలైన సూడాన్ ప్రభుత్వాన్ని గద్దెదింపడానికి జరిపిన విఫలయత్నమని ఈతిరుగుబాటును నుమేరీ అభివర్ణించారు. తిరుగుబాటుకు కారకులైనవారిని అరెస్టు చేశారు.

1969లో జరిగిన సైనిక తిరుగుబాటులో నుమేరీ అధ్యక్ష పదవికి వచ్చారు. ఆతని వయస్సు 44 ఏళ్ళు.

పంజాబ్ మాజీ ముఖ్యమంత్రిపై అవినీతి కేసు

చండీగఢ్, సెప్టెంబరు 5 (యు.ఎన్.ఐ)

అకాలీదళ్‌కు చెందిన మాజీ ముఖ్యమంత్రి ప్రకాష్‌సింగ్ బాదల్‌పైన మాజీ ఆరోగ్యమంత్రి జేజసింగ్‌పైన పంజాబ్ ప్రభుత్వం అవినీతి కేసులను పెట్టింది. పంగానీ కమిషన్ నివేదిక ననుసరించి ఈ చర్య తీసుకున్నట్టు ఇక్కడ అధికార వర్గాలవారు చెప్పారు.

ఇండియాకోసం యుగోస్లావియాలో నౌకల నిర్మాణం

బొంబాయి, సెప్టెంబర్ 5

భారత నౌకావాణా సంస్థకు యుగోస్లావ్ నౌకానిర్మాణ కేంద్రం మూడు భారీ రవాణా నౌకలను నిర్మించి ఇస్తుంది. ఇవి ఒక్కొక్కటీ 45కోట్ల 20లక్షల ఖర్చుతుంది. ఈమూడింటి మొత్తంలో 5 కోట్ల 70 లక్షల డాలర్లు. ఈ మేరకు నేడొక కాంట్రాక్టుపై ఇక్కడ సంతకాలు జరిగాయి.

మహిళాసంఘాలు చెట్లను నాటాలని ప్రధాని ఉద్బోధ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5 (పి.టి.ఐ)

దేశంలోని మహిళాసంఘాలు అందరూ చెట్లను నాటేపనిని చేపట్టాలని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేడు ఉద్బోధించారు. కేంద్ర సాంఘిక సంక్షేమబోర్డు ఆధ్వర్యాన ఇక్కడ జరుగుతున్న కేంద్రీయ రాష్ట్ర సంక్షేమబోర్డుల సదస్సుకు హాజరైన ఆయాబోర్డుల అధ్యక్షులు, సభ్యులకు సందేశమిస్తూ ఆమెపై ఉద్బోధ చేశారు.

అరాజకం నివారణకు రాజ్యాంగ సవరణ అనివార్యమైనట్లు వాదం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 5 (యు. ఎన్. ఐ)

ప్రధాని ఎన్నిక చెల్లుబాటు విషయాన్ని అరాజకవాద శక్తులు స్వప్రయోజనాల కోసం అయిదుగురు ఉపయోగించుకోవడం ప్రారంభించినందువల్ల రాజ్యాంగం 39వ సవరణ అవసరమైనదని సొలిసిటర్ జనరల్ శ్రీ లాల్‌నారాయణ సిన్హా నేడు సుప్రీంకోర్టులో ప్రధాని ఎన్నిక కేసులో వాదిస్తూ అన్నారు.

కొన్ని సందర్భాలలో రాజ్యాంగ సవరణద్వారా ఎన్నికలపై న్యాయపరిశీలనకు అవకాశం లేకుండా చేయవచ్చునన్న తన వాదాన్ని బలపరచడానికి అయనరాజ్యాంగ సవరణ అనివార్యమైనటువంటి పరిస్థితులను వివరించారు.

అటార్నీ జనరల్ శ్రీ నిరేన్‌డే హాజరుగా అస్వస్థులు కావడంవల్ల ప్రధాని పక్షాన నేడు శ్రీ సిన్హా వాదించవలసి వచ్చింది.

న్యాయ పరిశీలన సాధారణ చట్టపరమైనప్పటికీ రాజ్యాంగంలో పొందుపరచిన ఆదేశిత సూత్రాలను అమలు పరచడంలో సాధారణ చట్టానికి మినహాయింపులు చేయవచ్చునని ఆయన వాదించారు.

39వ సవరణ చేయడానికి ముందు కూడా రాజ్యాంగంలో న్యాయవిచారణపరిధి నుండి మినహాయింపజడానికి అవకాశం ఉన్నదని ఆయన అన్నారు. శ్రీ సిన్హా ఈ సందర్భంగా 329 (బి) సూత్రాన్ని ఉదహరించారు.

ఇకపోతే న్యాయవిచారణ పరిధినుండి మినహాయింపుచేసే అధికారం పార్లమెంటుకు ఉన్నదా లేదా అన్న విషయంలో సుప్రీంకోర్టు కేశవానంద భారతి కేసులో అన్నారు.

వార్లమెంటుకు ఆ అధికారం ఉన్నదని అంగీకరించినదని శ్రీ సిన్హా అన్నారు.

న్యాయమూర్తి శ్రీ మాథ్యూ అడిగిన ప్రశ్నలకు శ్రీ సిన్హా సమాధానం చెపుతూ ప్రస్తుత కేసులో పార్లమెంటు న్యాయాధికారాన్ని వినియోగించలేదని హైకోర్టు తీర్పునకు చెల్లకుండాచేయడంలో న్యాయాధికారం వినియోగం ప్రసక్తి లేదని పార్లమెంటు తర్వాత కేవలం శాసన నిర్మాణానికి సంబంధించినది మాత్రమేనని అయన అన్నారు.

పండుగలకు కొత్తగా వచ్చాయి!
అధునాతన డిజైనులు, షేడ్‌లలో ఫ్రాక్‌లు, నైలాన్ టీషర్టు సెట్లు, నైలాన్ నిక్కర్లు, బేబీ సెట్లు, 'హ్యాపీ' బ్రాస్ మరియు ఇతర హోయిజరీ
NAVRANG
LADIES & CHILDRENS WEAR

నవరంగ్ చిల్డ్రన్స్ వేర్
మెట్రో ఎస్టేట్ షాపింగ్ సెంటర్,
ఆబిడ్ రోడ్, హైదరాబాద్.

పంచాంగం

శనివారం–సెప్టెంబరు 6

స్వస్తిశ్రీ చాంద్రమాన రాక్షస నామ సంవత్సర భాద్రపద శుక్ల పాడ్యమి రాత్రి గం. 8-55 నిమిల వరకు తదుపరి విదియ. పుబ్బ మధ్యాహ్నం గం. 12-42 నిమిల వరకు తర్వాత ఉత్తర. వర్జ్యం సాయంత్రం గం 6-59 నిమిల నుండి గం. 8-28 నిమిల వరకు.

దినమంతయూ సర్వ సాధారణముగా శుభము.

ఉదయము ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ, క్రిదారంగ సంబంధ విషయములకూ శుభముకాదు.

మధ్యాహ్న సాయం సమయము లు వ్యాపారపు ఒప్పందములకూ, బహిరంగ సభలకూ శుభముకాదు.

వ్యాపారరంగం:- వెండి బంగారములు స్థాతువులు. షేర్లు యథాతథముగా మంచును. నూనెలు, నూనెగింజలు, ప్రత్తి, జనపనార ధర తగ్గును.

ఆంధ్రభూమి

శనివారం, సెప్టెంబర్ 6

కుటుంబ నియంత్రణ

కుటుంబ నియంత్రణ మన దేశ వైద్య ప్రజారోగ్యవ్యవస్థలో అంతర్లీన భాగంగా స్థిరపడింది:- వెనుకటి అపోహలు తొలగిపోయి, కుటుంబనియంత్రణ కార్యక్రమంపట్ల అనుకూలభావం ఏర్పడింది:- అంతవరకూ బాగుంది కానీ, ప్రజారోగ్య సౌకర్యాలు దేశవ్యాప్తంగా ఇంకా అల్లుకోలేదు:- గ్రామీణ ప్రాంతాలకు నేటికీ అవి అలభ్యంగానే ఉన్నాయి:- కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యంగారు ఇటీవల వాషింగ్టన్‌లో ప్రసంగిస్తూ ఒకమాట అన్నారు:- ఇండియాలో జనాభాదారుణంగా పెరిగిపోతున్నదని విదేశాల వారికున్న అభిప్రాయం సరి కాదన్నారు:- దేశజనాభా నలకు పది లక్షల చొప్పున పెరుగుతున్నా, అదికొంత వరకూ ఎక్కువే ఐనప్పటికీ అసలు జనాభా 60 కోట్లు ఉన్నప్పుడు, ఆ మాత్రం పెరుగుదల ఆశ్చర్యకరం కాదన్నారు:- నిజమే కావచ్చును:- ఆయన భావనేమిటోపూర్తిగా తెలియదు. అదటుంచి కేంద్ర ఆరోగ్య మంత్రి డాక్టర్ కరణ్‌సింగ్ గారు ఇటీవల ఇంకో మాట న్నారు:- కుటుంబ నియంత్రణ విషయంలో దేశం కొన్ని ధ్యేయాలను ఏర్పరచుకున్నదనీ, వాటిని సత్వరంసాధించడానికి అనుసరించవలసిన పద్ధతులగురించి బహుజనాంగీకారాన్ని ఎలాగైనా సరే సాధించాలనీ అన్నారు:- జనాభా పెరుగుదలను అరికట్టాలి:- అంతవరకూఅందరూ అంగీకరించారు:- అనుసరించవలసిన పద్ధతులదగ్గరే భిన్నాభిప్రాయాలు వ్యక్తమౌతున్నాయి:- ఏ మార్గాలవలంబిస్తే బాగుంటుందో అనే విషయంలో పథకం అమలు జరపవలసిన వారందరూ ఒక సామూహిక అభిప్రాయానికి రావడం అవసరం.

ఐదవ ప్రణాళికలో ఒక ధ్యేయం పొందుపరిచారు:- ప్రణాళికాంతానికి జనాభా పెరుగుదల వెయ్యికి 30కంటె ఎక్కువ ఉండరాదు:- ఆ ధ్యేయాన్ని అందుకోవాలంటే ఏం చెయ్యాలి:- సంతానోత్పత్తి చేయగలిగే వయస్సులోఉన్న దంపతులు దేశంలో నాలుగు కోట్ల 20 లక్షల జతలున్నారు:- వాళ్ళలో ఇప్పటికి ఒక కోటీ 60 లక్షల మంది మాత్రం ఆపరేషన్లు చేయించుకున్నారు. వివిధ రాష్ట్రాలలో కుటుంబ నియంత్రణ కార్యక్రమాన్ని ఇటీవల సమీక్షించారు:- 1975-76 ఆర్థిక సంవత్సరం మొదటి పాదం ముగిసిన నాటికి ఒక రాష్ట్రంకూడా నిర్దేశించిన ధ్యేయాన్ని సాధించలేకపోయింది:- అందువల్లనే ఈ మధ్య కేంద్ర ఆరోగ్యశాఖ సెక్రెటరీ వివిధ రాష్ట్రాల చీఫ్ సెక్రెటరీలకు ప్రత్యేకంగా లేఖలు వ్రాస్తూ కుటుంబ నియంత్రణ కార్యక్రమంలో నియుక్తులైన వారందరి శక్తి సామర్థ్యాలనూ సాసజిట్టాలని నొక్కి చెప్పారు:- పెట్టుకున్న ధ్యేయాలను ప్రభుత్వం ఎందుకు అందుకోలేక పోతున్నదో తెలియదు.

ప్రభుత్వ స్థాయిలో కుటుంబ నియంత్రణ కార్యక్రమాన్ని చేబట్టిన మొదటి దేశం మనది:- ప్రపంచ దేశాలన్నిటికంటె ముందుగా ఈ కార్యక్రమాన్ని మన ప్రభుత్వం ప్రారంభించినది:- ఐనా శ్రమకూ పెట్టుబడికీ తగిన ఫలితాలు రాలేదు:- అందుపల్లనే ఈకార్యక్రమానికి ఒక కొత్త చైతన్యం కలిగించాలని డాక్టర్ కరణ్ సింగ్‌గారు నిశ్చయించారు:- అందుకు ఇదే అదునైన సమయం:- ప్రచారం విషయంలో ఏ మాత్రం లోటు లేదనే చెప్పాలి:- కుటుంబ నియంత్రణ సందేశం గ్రామగ్రామాలను చేరుకుంది:- బహుశా ఇంకొక్కసారి గట్టి ప్రచారం అనవసరమేమో:- దేశానికి అన్నిటికన్నా ముఖ్యమైన సంపద మనుష్యసంపద కావచ్చునుకానీ, ఆర్థిక ప్రగతిని మించిపోయి, జనాభా పెరుగుతూఉంటే వస్తూత్పత్తి ఎంత జరిగినా చాలదు:- ఈ విషయాన్ని ప్రజలకు నచ్చచెప్పడం ఏమంతకష్టంకాదు. క్రమక్రమంగా ప్రజల మనస్తత్వంలోమార్పువస్తున్నది. వెనుకటి చాదస్తాలూ చాందసాలూ సడలిపోతున్నాయి:- ఐనప్పటికీ సంతానసనిరోధానికి అనుసరించవలసిన పద్ధతుల పట్ల మాత్రం కొంత వ్యతిరేకత కనపడుతున్నది:- నియమసంయమాలద్వారా సంతానాన్ని పరిమితంచేసుకోవడం దివ్యమైన పద్ధతి కావచ్చు:- ఐతే అంతటి ఆత్మనిగ్రహాన్ని అలవరచుకోవడం సాధారణ వ్యక్తులకు అసాధ్యం:- కాబట్టి కృత్రిమ సాధనాలుకావాలి:- కొన్ని వర్గాలవారు కుటుంబ నియంత్రణను తమ ఆధ్యాత్మిక విశ్వాసాలకు వ్యతిరేకమని భావిస్తున్నారు:- ఐనప్పటికీ ఆర్థిక పరిస్థితులప్రభావం వల్ల వారిలోకూడా క్రమంగా మార్పువస్తున్నది:- కుటుంబ నియంత్రణను ప్రచారంచేసే కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ వారు విస్తృతంగా చేబడితే బాగుంటుంది.

థర్మల్ విద్యుత్ కేంద్రాలకు అవార్డుల పథకం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5 (యు.ఎన్.ఐ)

దేశంలో బాగాపనిచేసే థర్మల్‌విద్యుత్ కేంద్రాలకు అవార్డుల బహూకరణ పథకాన్ని ప్రవేశపెట్టాలని ప్రభుత్వం సంకల్పించింది.

20 మెగావాట్లు ఆపైన కిగల థర్మల్ విద్యుత్ కేంద్రాలలో ఉత్తమమైన కేంద్రం యాజమాన్యానికి అక్షరూపాయల నగదు బహుమతి 50 మెగావాట్లనుండి 200 మెగావాట్లకిగల కేంద్రాలలో ఉత్తమమైన కేంద్రం యాజమాన్యానికి అయిదువేల రూపాయల నగదు బహుమతి ప్రతిఏటా ఇవ్వాలని ప్రభుత్వం సంకల్పించింది.

విధినిర్వహణలో ప్రతిభచూపిన రాష్ట్రఉపాధ్యాయులకు అవార్డులు

బ్లాకు, జిల్లా స్థాయిలోకూడా ఏర్పాటు చేయనున్నట్టు విద్యామంత్రి ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 5

ప్రతిభావంతులైన ఉపాధ్యాయులకు ప్రోత్సాహాన్ని ఇవ్వడానికై బ్లాకు, జిల్లా రాష్ట్రస్థాయిలో అవార్డులిచ్చే కొత్తపద్ధతిని ప్రవేశపెట్టబోతున్నట్టు రాష్ట్ర విద్యామంత్రి శ్రీ పండాల వెంకటకృష్ణారావు నేడిక్కడ ఉపాధ్యాయ దినోత్సవాల సందర్భంగా చెప్పారు.

ఈ ఉత్సవాలకు నేడిక్కడి రాష్ట్రపతి శ్రీ ఫఖ్రుద్దీన్ అలీఅహ్మద్ ప్రారంభోత్సవం చేశారు.

ప్రతిభావంతులైన ఉపాధ్యాయులకు ప్రోత్సాహమివ్వడమేకాక అసమర్థులైన వారిని ఏరివేసే కార్యక్రమాన్నికూడా ప్రభుత్వం జేపట్టిందని ఆయన అన్నారు.

ఉపాధ్యాయులు తమవిధుల నిర్వహణపట్ల శ్రద్ధవహించేలా విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేటంగా చేయడానికే ప్రభుత్వం ఈ నిర్ణయాలు తీసుకున్నదని ఆయన అన్నారు.

పరీక్షలలో అక్రమమార్గాలద్వారా ఉత్తీర్ణత పొందే అవకాశాలేమీ లేకుండా చేయడమేకాక ప్రతిభఆధారంగానే పైతరగతులలో ప్రవేశానికి అవకాశం కల్గించడంకూడా జరుగుతుందని ఆయనఅన్నారు.

అక్రమ మార్గాలను అనుసరించేవారి పై ప్రభుత్వం చర్య తీసుకున్నఉపాధ్యాయ పర్వ సంక్షేమాన్ని మాత్రం విస్మరించడం జరిగదని ఆయన అన్నారు.

అత్యవసరపరిస్థితి ప్రకటన ఫలితంగా సమాజంలోని లోపాలేవో తెలియవచ్చాయనీ ముఖ్యంగా విద్యారంగంలోని లోపాలు ప్రముఖంగా కానవచ్చాయని అందువల్ల ప్రధాని ప్రకటించిన 20 సూత్రాల పథకం ఆధారంగా విద్యా విధానాన్ని సంస్కరించే ప్రయత్నాలు చేస్తున్నామని ఆయన చెప్పారు.

దేశంలోని సాంఘిక, ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఉపాధ్యాయ సంక్షేమానికై ప్రభుత్వం తగుకృషి చేస్తుందనీ ఉపాధ్యాయుల అసంతృప్తిపాలు కాకుండా చూస్తుందనీ ఆయన హామీ ఇచ్చారు.

ఉపాధ్యాయుల ఉద్యోగ సమస్యల పరిష్కారానికై ప్రభుత్వం ప్రయత్నమూనే ఉన్నదనీ ఉపాధ్యాయుల సక్రమమైన కోర్కెలన్నింటినీ ప్రభుత్వం మన్నిస్తుందనీ కళాశాలల ఉపాధ్యాయులకు యు. జి. సి. స్కేళ్ళను అనుసరింపజేసేవిషయాన్ని కూడా ప్రభుత్వం పరిశీలిస్తోందనీ ఆయన చెప్పారు.

ఉపాధ్యాయులకు సంబంధించిన కొన్ని సమస్యలను మాత్రంఇంకాపరిశీలించవలసి యున్నదని వాటిని కూడా సత్వరంగా పరిష్కరించే ప్రయత్నాలుచేస్తామనీ ఆయన అన్నారు.

ఉపాధ్యాయుల సంక్షేమ నిధికై ప్రత్యేకంగా రూపొందించిన పథకాలను అమ్మకంద్వారా ప్రజలనుండి 10లక్షలవసూలు చేయాలని ప్రభుత్వం ఒక పథకాన్ని తల పెట్టిందని ఆయన చెప్పారు.

రాష్ట్రంలోని పలుజిల్లాలో ఉపాధ్యాయులకు గృహనిర్మాణానికై ఇళ్ళస్థలాలను ఉచితంగానే ప్రభుత్వం కేటాయించినట్లు ఆయన చెప్పారు.

ప్రైవేటు యాజమాన్యాలు కూడా తమ విద్యాసంస్థల ఉపాధ్యాయులకు గృహాలు నిర్మించడంపట్ల ఆసక్తి చిపూపుతున్నాయని ఆయన చెప్పారు.

ప్రజా పోరాటాలకు సామ్రాజ్యవాదుల వెన్నుపోటు

మార్షల్ గ్రెచ్‌కో హెచ్చరిక

మాస్కో, సెప్టెంబర్ 5 (ఎ.ఎన్.ఐ)

అంతర్జాతీయ రంగంలో పరిస్థితులను మెరుగుపరచడానికి చేస్తున్న ప్రయత్నాలను భగ్నం చేసేందుకు అభివృద్ధి నిరోధక, సామ్రాజ్యవాద దురాక్రమణశక్తులు నిరంతరం కుట్రలు పన్నుతున్నాయని రష్యా రక్షణమంత్రి మార్షల్ ఆండ్రీ గ్రెచ్‌కో నిన్న హెచ్చరించాడు.

ఈ శక్తులు సైనిక వ్యయాన్ని పెంచుకుంటూ పోతున్నాయని, వివిధ దేశాలలో స్థావరాలకోసం ప్రజాస్వామిక - వ్యవస్థల కోసం ప్రజలు సాగిస్తున్న పోరాటాలను విచ్ఛిన్నం చేయజూస్తున్నాయని శాంతియుత సహజీవన విధానాన్ని అప్రతిష్ఠపాలు జేయాలని ప్రయత్నిస్తున్నాయని గ్రెచ్‌కో అన్నారు.

రష్యా ప్రభుత్వము కమ్యూనిస్టు పార్టీ ఈ శక్తుల పన్నాగాలను అత్యంత జాగరూకతతో గమనిస్తున్నాయని, వీరి పాచికలు నెగ్గకుండా తగువర్యలు తీసుకోగలమని ఆయన అన్నారు.

నేపాలులోరాజ్యాంగ సంస్కరణలకు తావులేదని ప్రకటన

కాట్మండూ, సెప్టెంబరు 5

నేపాల్‌లో రాజ్యాంగ సంస్కరణలు జరుగుతాయన్న ఊహాగానాలకు విరుద్ధంగా నేపాల్ ప్రధాని శ్రీ నాగేంద్రప్రసాద్ రిజ్వా ఒక ప్రకటనచేస్తూ ఆసియాలోని కొన్ని వర్ధమానదేశాలు అనుసరిస్తున్నట్లుగా పార్లమెంటరీ ప్రజాస్వామ్యంకాని, కమ్యూనిజంకాని తమ దేశం పరిస్థితులకు అనుకూలం కావని అన్నారు.

ఆరునెలల క్రితం రాజు వీరేంద్ర నియమించిన రాజ్యాంగ సంస్కరణల కమిషన్ ప్రజాస్వామ్య లక్షణాలు గల పార్టీరహిత పంచాయతీ విధానంలోని లోపాలను తొలగించడానికి మాత్రమే ఉద్దేశింపబడిందని ఆయన స్పష్టంచేశారు

సంగారెడ్డిలో సమీక్షా సంఘం ప్రథమ సమావేశం

సంగారెడ్డి, సెప్టెంబరు 5

మెదక్ జిల్లా సమీక్ష సంఘం ప్రథమ సమావేశం ఈనెల 2వ తేదీన ఇక్కడ జిల్లాకలెక్టరు కార్యాలయంలో జరిగింది. ఈసమావేశానికి జిల్లాకలెక్టరు శ్రీ వి. వంగ్సన్ అధ్యక్షత వహించారు.

ప్రధాని ఆర్థిక కార్యక్రమాలను సత్వరం అమలు పరచడానికి తీసికోవాల్సిన చర్యలను అంశాలవారీగా సమీక్షించారు. జిల్లాకలెక్టర్ మాట్లాడుతూ ప్రతికార్యక్రమాన్ని అమలు పరచడానికి సమర్థంగా పని చేయాలని అన్నారు. జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ పి. నరసింహారెడ్డి విధానసభ సభ్యులు శ్రీఎస్. రామచంద్రారెడ్డి విధాన పరిషత్తు సభ్యులు శ్రీ ఎస్. లక్ష్మీరెడ్డి విధానసభ సభ్యులు శ్రీకె.రామచంద్రరావు శ్రీ సైదయ్య ఈ సమావేశానికి హాజరైనారు.

విశాఖ పట్టణం ఆసుపత్రి తనిఖీ

(ఆంధ్రభూమి విలేకరి)

విశాఖపట్టణం, సెప్టెంబర్ 5

ఆంధ్ర విశ్వవిద్యాలయం నియమించిన వైద్య తనిఖీ సంఘం ఇక్కడ ఆంధ్ర వైద్యకళాశాలను కింగ్‌జార్జి ఆస్పత్రిని సందర్శించింది.

వైద్యశాఖ అభివృద్ధి మండలి ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ మేజర్ కె. ఎస్.రావు అధ్యక్షతన గల ఈ సంఘంలో జాతీయ ఆరోగ్య సంస్థ మాజీ డైరక్టర్ డాక్టర్ టి. ఆర్. తివారి, అఖిల భారత వైద్య శాస్త్ర సంస్థ బయోకెమిస్ట్రీ ప్రొఫెసర్ శ్రీ జి. పి. తల్వార్, గుంటూరు వైద్యకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. షణ్ముఖేశ్వరరావు, డాక్టర్. హెచ్. ఎం. లాజరస్, డాక్టర్ ఏల్. సూర్యనారాయణ ఉన్నారు.

ఈ సంఘం క్రితంలో గుంటూరు, కాకినాడల్లో తనిఖీ పూర్తి చేసింది.

భోజన పదార్థాలలో 25 శాతం కల్తీ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5 (పి.టి.ఐ)

భారతీయులు గత 13 సంవత్సరాలుగా భుజిస్తున్న భోజన పదార్థాలలో నాలుగింట ఒకటో వంతు కల్తీ పదార్థాలని లక్నోలోని భారతీయ కల్తీ పదార్థాల పరిశోధన సంస్థ వెల్లడిచేసింది.

గత 13 సంవత్సరాలుగా దేశంలో వివిధ ఆహార పదార్థాలను విశ్లేషణ చేసి తయారు చేసిన నివేదికలను ఈ సంస్థ ఇపుడు గ్రంథస్థం చేసినది.

సంస్థకు చెందిన శాస్త్రజ్ఞులు శ్రీయుతులు ఎల్. ఎన్. అగర్వాల్, ఎం. జెడ్. హసన్, టి. సి. సేథ్ తమ సంస్థ జరిపిన సర్వేఫలితాలను "నెన్స్ రిపోర్టర్"లో వివరిస్తూ, గత 13 సంవత్సరాల కాలంలో 4.09.200 ఆహార పదార్థాలను విశ్లేషించి చూడగావాటిలో 1.03.044 కల్తీ పదార్థాలని తేలినదని చెప్పారు.

పాలు. పాలతో చేసిన మిఠాయిలు, శనగపిండి పదార్థాలు, ఐస్ క్రీం, మైదా, కాయధాన్యాలు, నెయ్యి, వనస్పతి, మంచి నూనె, పండ్ల ఉత్పత్తులు, టీ పొడి తదితర పదార్థాలను ఈ సంస్థ పరిశీలించినది.

పాలలో నీళ్ళే కాకుండా రాళ్లిడుం హైడ్రాక్సైడ్ కలిపి కల్తీ చేసారని, దీనివల్ల వాంతులు, విరేచనాలతో కూడిన ఉదర వ్యాధులు వస్తాయని శాస్త్రజ్ఞులు హెచ్చరించారు.

పాలఉత్పత్తులలో 16 శాతం, ఇతర ఉత్పత్తులలో 40 శాతం, కాయధాన్యాలలో 13 శాతం అనుమతి లేనటువంటి ప్రమాదకరమైన రంగులు కలిసి ఉన్నాయి.

వనస్పతిలో నాసికరం కొవ్వు పదార్థాలు కలిపారు. చెన్న, నెయ్యిని నాలుగు రెట్లు అధికంగా కల్తీ చేశారు.

అవాలను పోలిస "ఆర్గ మోన" అనే పదార్థాలను కలిపి వంట నూనె తయారు చేస్తున్నారు. ఈ నూనెవాడిన వారి శరీరం నీరు పట్టి, వాపు రావడం, హృదయరోగం, కాలేయం మంటి రక్తం స్రవించడం వంటి రోగాలు వస్తాయని శాస్త్రజ్ఞులు అన్నారు.

19 రకాల సాధారణ పదార్థాలలో అనుమతి లేని రంగులు, పిడేశాలు మంటి తెప్పించిన స్టార్చ్, ఉప్పు తదితర వాటిని కలిపారు. కాఫీ పొడిలో గోధుమ, పప్పు, చికరీ పొడిని కలిపారు. తేనెలో చెరకురసం మిశ్రమం చేసారు. ఐస్‌క్రీంలో కృత్రిమరంగు రేపే పదార్థాలు, అనుమతిలేనిరంగులు కలిపారు.

కాయ ధాన్యాలలో కూడిన కల్తీ కేసరిదాల్ పప్పు పశ్చిమ బెంగాల్‌లో 44 వేలు, బీహార్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలో లక్ష 20 వేల మందికి పక్షవాతం వచ్చినదని శాస్త్రజ్ఞులు వివరించారు.

భారతీయ సమాజానికి శాపంగా పరిణమించిన కులతత్వం

"తరుణ ప్రగతి" సమావేశంలో మంత్రి అంజయ్య అభిభాషణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 5

ఇటీవల సోవియట్ యూనియన్ ఇంకా ఇతర సోషలిస్టుదేశాలు పర్యటించి వచ్చిన నగర కాంగ్రెస్‌కమిటీ కార్యదర్శి ఈకృష్ణకు నేడు యువజన సంస్థ తరుణ ప్రగతి టూరిస్టు హోంలో స్వాగతం ఏర్పాటు చేసింది.

రాష్ట్రమంత్రులు శ్రీయుతులు టి. అంజయ్య, కె. వి. కేశవులు, ఎస్. వెంకట్రాంరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరైన ఈ సమావేశానికి నగర కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శ్రీ వి. రాందేవ్ ఎం.ఎల్.సి. అధ్యక్షత వహించారు. భారత సోవియట్ సాంస్కృతిక సంస్థ సమన్వయ డాక్టర్ పద్మావతిశాస్త్రి "మాదాహజరైనారు. తరుణప్రగతి" అధ్యక్షుడు శ్రీ డి. మధుసూదనరెడ్డి స్వాగతం చెప్పారు. యువకులు చాలమంది కృష్ణకు పూలమాలలు వేశారు.

శ్రీ కృష్ణ సోవియట్ యూనియన్‌లో తన పర్యటనానుభవాలను వివరిస్తూసోవియట్ ప్రజలు సాధించిన అభివృద్ధిని కొనియాడారు.

రష్యాలోఉన్న సమిష్టి వ్యవసాయ క్షేత్రాలూ, పోలెండ్‌లోఉన్న చిన్నచిన్న కుటుంబ వ్యవసాయక్షేత్రాలు రెండూ కూడా తమను ప్రభావితుణ్ణి చేశాయన్నారు సోవియట్ ప్రజల్లో భారతదేశంపట్ల సహృద్భావం కలదని మనదేశం మాదిరిగానే అక్కడి అరిథమెటిక్ చెప్పుకో పలినిందని ఆయన అన్నారు.

చేనేతమంత్రి శ్రీ కె.వి. కేశవులు మాట్లాడుతూ రష్యాలో ఏకపార్టీ పాలన క్రింద నియంత్రితసమాజంలో 50సంవత్సరాల్లో సాధించిన ప్రగతితో పోల్చిచూచే విశ్వంలో ప్రజాస్వామ్యంలోనైనా 28 సంవత్సరాలలో మనదేశం సాధించిన ప్రగతి తక్కువేం కాదన్నారు.

అంతకుముందు శ్రీ ఎస్. వెంకట్రాంరెడ్డి స్వరయంత్ర సహాయంతో మాట్లాడుతూ అవకాశాలు యువకులకు సులభంగా సోషలిస్టు దేశాలలో వర్యటించే అవకాశాలుండాలన్నారు.

శ్రీమతి పద్మావతిశాస్త్రి మాట్లాడుతూ విద్యార్థులకు యువకులకు ప్రయాణ ఖర్చులలో మినహాయింపు లభింపజేయడానికి ప్రయత్నిస్తున్నామన్నారు.

కార్మిక మంత్రి శ్రీ టి. అంజయ్య చివరలో మాట్లాడుతూ సోవియట్ యూనియన్ ప్రజలు ఆహార, గృహ వసతి సమస్యలను పరిష్కరించుకున్నారని చెప్పారు.

సోషలిస్టు దేశాలు ముఖ్యంగా సోవియట్ యూనియన్ విజ్ఞాన శాస్త్ర సహాయంతో విశేషాభివృద్ధిని సాధించినాయన్నారు. అక్కడి ప్రజలు నిత్య జీవితాల్లో శాంతి సుఖం అనుభవంలో ఉన్నారన్నారు. వారికక్కడ జీవితం దినగండం కాదన్నారు. సభలు పెట్టి ఉపన్యాసాలు చేయనక్కర లేకుండా ప్రభుత్వమే అన్ని సౌకర్యాలు సమకూరుస్తుందన్నారు.

మన దేశంలో రష్యాకు లేనన్నిసహజ వనరులున్నా బంతత్వం మన సమాజాభివృద్ధికి శాపంగా ఉందని శ్రీ అంజయ్య అన్నారు.

సహజ వనరులు లేని పెట్టుబడి దారి దేశమైన జపాన్ సైతం జాతీయ భావంతో ఆధునిక జాతిగా అద్భుతమైన పారిశ్రామిక ప్రగతి సాధించిందన్నారు.

శ్రీ శ్రీనివాసరావు వందనసమర్పణతో సభ ముగిసింది.

ప్రసార సమాప్తి.

యువవాణి

ఉ॥ 7-05 కర్ణాటక సంగీత్ 7-20 పాశ్చాత్య సంగీతం 7-50 విను వీధులు. చిత్రసీమ 8-30 పిల్మీగానే ఇక్లేఁ

సా॥5-30 కదంబకార్యక్రమం (ఉర్దూ) 6-10 జయదీక్షిత్: గాత్రం6-25 పాశ్చాత్య సంగీతం 7-05 'మరోప్రపంచం'నాటిక.

దేవాదాయ శాఖ

కమిషనర్ ప్రసంగం

హైదరాబాద్, సెప్టెంబర్ 5

రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ కమిషనర్ శ్రీ కె. పురుషోత్తమ నాయుడు రేపు సాయంత్రం 6-30 గంటలకు ఆకాశవాణి, హైదరాబాద్ కేంద్రం నుండి "దేవాదాయ ధర్మాదాయ శాఖ కార్యక్రమాలు"అనే అంశంపై తెలుగులో ప్రసంగిస్తారు.

సాంకేతిక విశ్వ విద్యాలయంపై రూపకం

'ఆకాశవాణి'హైదరాబాద్'బి'కేంద్రం నుండి (యువవాణి) ఈ నెల 8వ తేదీన సాయంత్రం 7 గంటల 5 నిమిషాలకు 'జవాహర్‌లాల్‌నెహ్రూ' సాంకేతిక విశ్వ విద్యాలయంపై పరిచయాలతో కూర్చిన రూపకం ప్రసారమవుతుంది. శ్రీయుతులు పాలకుర్తి మధుసూదనరావు, జె.నాగేశ్వరరావు ఈ కార్యక్రమాన్ని సమర్పిస్తారు.

ఢిల్లీ సందర్శనకు హనోయ్ ప్రధాని అంగీకారం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5

భారత దేశం ఉత్తర వియత్నామ్‌ల మధ్య అన్ని రంగాలలోను సంబంధాలను పటిష్టం చేసేందుకయి చర్చలు జరిపేందుకు రావలసిందని ప్రధాని శ్రీమతి ఇందిర నంపిన ఆహ్వానంమేరకు ఢిల్లీసందర్శనకు ఉత్తరవియత్నాం ప్రధానిఫామ్‌వాన్‌దాంగ్ అంగీకారాన్ని తెలిపినట్లు అధికవర్గాల వారు నిన్న ఇక్కడ తెలియపరిచారు.

పరమాణుదేశాల ప్రగతికి అమెరికా వైఖరివల్ల హాని

ఎ.పి.ఎన్. వార్తాసంస్థ వ్యాఖ్య

మాస్కో, సెప్టెంబర్ 5 (యు.ఎన్.ఐ)

ఐక్యరాజ్యసమితి సర్వప్రతినిధిసభ పరమ ప్రత్యేక సమావేశాలలో అంతర్జాతీయ ఆర్థిక సహకారం, ముడిపదార్థాల సరఫరాపై అమెరికా నాయకత్వంలో పశ్చిమదేశాలు అనుసరించిన వైఖరి పట్టమానదేశాలలో పారిశ్రామికాభివృద్ధికి అవరోధం లేకుండాచేస్తూ వివిధ దేశాల సర్వాధిపత్యత్వం పెంపేటట్లు ముడిపదార్థాల సరఫరాదార్లుగా మాత్రమే మిగిలిపోయేట్లుగా చేయడమేనని ఎ.పి.ఎన్. వార్తా సంస్థ వ్యాఖ్యానించింది.

పేదదేశాలపై ఆర్థిక పరమైన హక్కులుదాధ్యతలను నిర్వచిస్తూ నూతన ఆర్థిక వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఒక సంవత్సరం క్రితం ఐక్యరాజ్యసమితి చేసినప్రకటనపక్క పవిత్రమైన ఆశయంగా మిగిలిపోయిందేకాని పారిశ్రామికంగా అభివృద్ధి చెందియున్న పశ్చిమ దేశాలకేమీ అడ్డేశాలు ఇవ్వలేకపోయిందని ఆ వార్తా సంస్థ వ్యాఖ్యానించింది.

15నెలల వ్యవధిలో ఈ విషయంలో రెండవసారి ప్రత్యేకసమావేశాలు ఏర్పాటు చేయడం జరిగిందంటే ప్రపంచ దేశాల మధ్య సమాన ప్రాతిపదికపై ప్రపంచ ఆర్థిక వ్యవస్థను పునర్వ్యవస్థీకరించాలని పర్యవసానదేశాలు పట్టుదలతో వ్యవహరించడమే అందుకు కారణమని ఆ వార్తాసంస్థ వ్యాఖ్యానించింది.

పెట్టుబడిదారీ వ్యవస్థ అమలులో ఉన్న సంపన్న దేశాలలో నాయకత్వం వహిస్తున్న అమెరికా వర్ధమాన దేశాలు తమలో పోటీ పడతాయన్న భావంతో నూతన ఆర్థిక వ్యవస్థ ఏర్పాటునుపూర్తిగా వ్యతిరేకిస్తున్నదని ఆ వార్తా సంస్థ తెలియజేసింది.

పశ్చిమ దేశాల ఆధిపత్యంలో అమెరికా సూచించిన "సమాన భాగస్వామ్యం" పరతులను గురించి చర్చలు జరపాలని ప్రతిపాదించడాన్నిబట్టి చూడగా వర్ధమాన దేశాలు వ్యవసాయకపరిశ్రమలు, రెండవ తరహాకు చెందిన పరిశ్రమలు మాత్రమే అభివృద్ధి చెందించుకోవాలని అమెరికా భావిస్తున్నట్టు తెలుస్తున్నదని ఆవార్తాసంస్థ వ్యాఖ్యానించింది.

అరబ్ దేశాలు పెట్టుబడులను, వర్ధమాన దేశాలు ముడి పదార్థాలను సిద్ధం చేసి లభింపజేస్తే పశ్చిమ దేశాలు వర్ధమాన దేశాల ఆధిపత్యానికి కాక వాటి సాంఘిక రాజకీయ ఆధిపత్యానికే తమ అదుపును చెలాయించాలని ప్రయత్నిస్తున్నాయని ఆ వార్తా సంస్థ తెలియజేసింది.

లావోస్ మితవాద నాయకులకు ఉరిశిక్షలు

(తాజా స్వభాషాలాండ్)

సెప్టెంబర్ 5 (రాయిటర్)

లావోస్ కోర్టు నిన్న ఆదివారం మాజీ మితవాద నాయకులకు ఉరిశిక్షలు విధించింది. ప్రజా వ్యతిరేక కార్యకలాపాలు జరిపారనీ తిరుగుబాట్లను రెచ్చగొట్టారనే ఆరోపణలపై వీరికి ఈ శిక్షలు విధించాయి వీరంతా లావోస్‌లో మిశ్రమ ప్రభుత్వం క్రమేణా పాకెట్ లాంటి స్వాధీనం కావడం ప్రారంభించడంతో దేశాన్ని వీడి పారిపోయారు అయితే లావోస్ ప్రధానిగా తటస్థుడు సౌవన్న ఫౌమాయ్ కొనసాగుతున్నారు లావోస్‌కోర్టు ఇంతా అయిదుగురు మితవాద నాయకులకు యావజ్జీవ కారాగార శిక్షలను కూడా విధించింది.

ఒకే రోజున 10 రాష్ట్రాలకు 178 కోట్ల రుణం లభ్యం

రిజర్వుబ్యాంకు ప్రకటన

బొంబాయి, సెప్టెంబర్ 5

6 శాతం వడ్డీరేటుతో 1985లో తిరిగి చెల్లించే పద్ధతిపైదేశంలోని 10 రాష్ట్రాలు (బీహార్, గుజరాత్, హర్యానా, జమ్ము, కాశ్మీర్, కేరళ, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్, తమిళనాడు, ఉత్తర ప్రదేశ్) ప్రజలనుండి రుణాల సేకరణ కార్యక్రమాన్ని గత సోమవారం ప్రారంభించి ఆ రోజే ముగించి వేశాయనీ, ప్రకటించిన రుణాల మొత్తం 161 కోట్లు మాత్రమేనైనా 178 కోట్ల 26 లక్షలు వసూలయిందనీ నిన్న రిజర్వుబ్యాంకు ప్రకటనలో తెలియజేశారు.

పాకిస్తాన్‌కు చైనా ఆయుధాల సరఫరా కొనసాగింపు

లండన్, సెప్టెంబరు 5

చైనా పాకిస్తాన్‌కు ఆయుధాల సరఫరాను కొనసాగిస్తున్నదని యుద్ధ వ్యవహారాలకు సంబంధించిన అంతర్జాతీయ అధ్యయనసంస్థ నేడు వెల్లడించింది.

చైనా ఆయుధాలను ముఖ్యంగా అల్బేనియా, పాకిస్తాన్, టాంజానియాలు పెద్దఎత్తున కొనుగోలు చేస్తున్నాయని ఈ సంస్థ పేర్కొన్నది. ఆఫ్రికాలోని పెక్కుదేశాలకు చైనా తన ఆయుధాలను సైనికసహాయాన్ని అందచేస్తున్నట్టు తెలుస్తున్నది.

1974 జూన్ తర్వాత చైనా అణుపాటవ పరీక్ష జరపనప్పటికి, 1964 నుండి గతపదేళ్ళలో 16 అణు పరీక్షలను అదేశం నిర్వహించింది.

క్రీడాభూమి

జగిత్యాల సమితిలో అటల పోటీలు

జగిత్యాల, సెప్టెంబరు 5

ధర్మపురి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఈనెల ఒకటవ తేదీన సమితి స్థాయిలో జరిగిన అటల పోటీలకు జగిత్యాల పంచాయితీ సమితి అధ్యక్షులు శ్రీ ఎస్. జనార్దనరావు ప్రారంభోత్సవం చేశారు. సమితిలోని అనేకగ్రామాలనుండి 15 జట్లు ఈఅటలపోటీలలో పాల్గొన్నాయి. వాలీబా

రాష్ట్రంలో మూడు వేల మరమగ్గాలను ప్రవేశపెట్టాలని నిర్ణయం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబర్ 5

జవుళి అభివృద్ధి కార్పొరేషన్ ధన సహాయంతో రాష్ట్రంలో మూడువేల మర మగ్గాలను ప్రవేశపెట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు చేనేత శాఖ మంత్రి శ్రీ కె.పి. కేశవులు నేడిక్కడ తెలిపారు.

రాష్ట్రానికి కేటాయించిన 12,400మర మగ్గాలలో రెండువేలు ఇదివరకే పనిచేస్తున్నాయి. ఈ మరమగ్గాలు పూర్తిగా కంట్రోలు వస్త్రాన్ని తయారు చేస్తాయి. ఆ విధంగా చేనేత రంగానికి మరమగ్గాల రంగానికి మధ్య పోటీ రాకుండా నివారించారు.

కేంద్రప్రభుత్వం రాష్ట్రాన్ని ఎగుమతికి పరిపడే నాణ్యతగల చేనేత వస్త్రాలనే ఉత్పత్తి చేయవలసిందిగా ఆదేశించినదను అందుకోసం ఉత్పత్తి కేంద్రాలను నిర్వహించాలని సూచించినదని. అందుకయ్యే వ్యయంలో సగం కేంద్రం భరిస్తుందని మంత్రి చెప్పారు. రాష్ట్ర జవుళి అభివృద్ధి కార్పొరేషన్ ఈ ఉత్పత్తి పనిని పర్యవేక్షిస్తుంది.

రాష్ట్రంలో ఉన్న ఆరులక్షల చేనేత మగ్గాలలో ప్రస్తుతం మూడులక్షల మగ్గాలే పనిచేస్తున్నాయనీ, వీటిలో 45 వేల 374 మగ్గాలు ఎగుమతికి వీలయిన వస్త్రాలు ఏటా 45 కోట్ల రూపాయల మేర ఉత్పత్తి చేస్తున్నాయనీ మనరాష్ట్రం కోటా పదికోట్ల రూపాయల వస్త్రమేనని శ్రీ కేశవులు చెప్పారు.

సహకార వంటాల్లో సక్రమంగా లేని చేనేతకార్మికులకుకూడా ఉపయోగపడేట్టుగా నేత వస్త్రాల ఉత్పత్తిదార్ల సహకార సొసైటీలను జిల్లాస్థాయిలో ఐదు మగ్గాలకంటే తక్కువ మగ్గాలు గలవారికి ఈసొసైటీల నిర్వాహక బోర్డుల్లో 80 శాతంప్రాతినిధ్యం ఇచ్చినట్లు ఆయన తెలియజేసారు. ఈ జిల్లా సొసైటీలన్నిటికీ కేంద్రం రాష్ట్ర స్థాయిలో ఒక ఫెడరేషన్ ఏర్పాటయిందని ఆయన చెప్పారు.

ప్రస్తుతం ఉన్న సహకార సంఘాలు ఇప్పుడు ఏర్పడిన ఉత్పత్తిదార్ల సహకార సొసైటీలు ఎగుమతికి అర్హమైన వస్త్రాల ఉత్పత్తి కేంద్రాలు ఈ విధంగా మూడు సువ్యవస్థితరంగాలు ఏర్పడ్డాయని నేతకార్మికులు తప్పకపోవటం ఒక రంగంలోకివస్త్రాలు కొనటి ఈ మూడు రంగాల్లో కంటే ఎగుమతికి అర్హమైన వస్త్రాల ఉత్పత్తి గణనీయంగా పెంచవచ్చని మంత్రి అన్నారు.

ఈనెల 11, 12 తేదీల్లో దక్షిణరాష్ట్రాల చేనేతమంత్రుల సమావేశం త్రివేంద్రంలో జరుగుతుందని నెలాఖరులో అన్నిరాష్ట్రాల నేతమంత్రుల సమావేశం ఢిల్లీలో జరుగుతుందని ఢిల్లీసమావేశంసందర్భంలో అఖిల భారతస్థాయిలో చేనేత వస్త్రాల ప్రదర్శన ఏర్పాటవుతుందనీ నల్గిన వస్త్రాలలోనం ఆక్కడికక్కడే అర్థరు ఇవ్వవచ్చని మంత్రి చెప్పారు.

పవర్ మగ్గాలు

పవర్‌మగ్గాలు వెంకొల్పాలంటే ఐదు ప్రభుత్వశాఖల అనుమతి అవసరమని ఇందువల్ల కొంత ఆలస్యమవుతున్నమాట నిజమేనని మంత్రి ఒకప్రశ్నకు సమాధానమిచ్చారు.

ఈ నిబంధనలనుండి మినహాయింపు ఇచ్చేవిషయం రేపు సాయంత్రం మంత్రి వర్గ ఉపసంఘ సమావేశంలో చర్చించనున్నట్లు ఆయన తెలియచేశారు. ఈమినహాయింపు లభిస్తే 45 రోజుల్లో ఈ మగ్గాన్ని నెలకొల్పవచ్చని ఆయన చెప్పారు.

ఆర్థిక కార్యక్రమానికి తెలంగాణవిద్యుచ్ఛక్తి ఉద్యోగుల మద్దతు

హైదరాబాద్, సెప్టెంబరు 5

రాష్ట్ర విద్యుచ్ఛక్తిబోర్డు తెలంగాణా నాలుగవ తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం ప్రధాని ఆర్థిక కార్యక్రమానికి మద్దతు ప్రకటించారు. సాంఘిక ఆర్థిక సంస్కరణలకై ఈ కార్యక్రమాలలో తీసుకొనే చర్యలు ప్రజలకు చాల ఉపకారాన్ని కలిస్తాయని వారు తెలిపారు.ప్రధాని ప్రకటించిన 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమానికి తమ పూర్తి మద్దతుప్రకటిస్తూ ఆర్థికకార్యక్రమాలను అమలుపరచడానికై అహోరాత్రాలు కష్టపడి పనిచేసిత్వరలోనే రాష్ట్రమంతటావిద్యుదీకరణను పూర్తిచేసి చెళంలో ఆంధ్రప్రదేశ్‌ను ఈ పరిశ్రమాభివృద్ధికి ఒక శాశ్వతాణంగా నిలువబోవని వారు అన్నారు. ఈ కార్యక్రమాలను అమలు పరచడానికై జాతీయ నాయకులకు తమ సహకారం అందించి ప్రభుత్వ రంగంలో తమ కర్తవ్యాలను సక్రమంగా నిర్వహిస్తామని అన్నారు.

నాగర్‌కర్నూల్ వాల్గవ తరగతి సిబ్బంది సంఘం

నాగర్‌కర్నూలు, సెప్టెంబర్ 5

నాగర్‌కర్నూలు తాలూకా నాలుగవ తరగతి సిబ్బంది సంఘం కార్యవర్గం ఎన్నికలు ఇటీవల ఇక్కడ మహబూబ్ నగర్ జోనల్ తెలంగాణా ఎయిడెడ్ ఉపాధ్యాయ సంఘం కార్యదర్శి శ్రీ పి. సర్పంగిరావు అధ్యక్షతన జరిగాయి.అధ్యక్షులు శ్రీ ఎం. ఎ. సత్తార్ ఉపాధ్యక్షులు శ్రీ రంగయ్య కార్యదర్శి శ్రీ చక్రబర్తీస్ సహాయ కార్యదర్శి శ్రీయం. నారాయణ కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీ కె.శంకర్ జీ కోశాధికారి శ్రీ యం.డి. అక్బర్ ఎన్నికైనారు.

సంఘ విద్రోహుల నిర్మూలనకు యువకులతో నిఘా దళాలు

యువజన సమాఖ్య నిర్ణయం

హైదరాబాద్, సెప్టెంబర్ 5

దొంగ నిల్వదారులు, అక్రమ వ్యాపారుల వంటి సంఘ విద్రోహులను అరికట్టడానికి యువకులతో నిఘా దళాలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర యువజన సమాఖ్య నిర్ణయించింది. ఈ మేరకు ఇక్కడ గత మూడు దినములుగా జరుగుతున్న సమాఖ్య అరవ మహాసభలు ఒక తీర్మానాన్ని ఆమోదించాయి. ఈ సభలకు 19 జిల్లాల నుండి మొత్తం 1897 మంది ప్రతినిధులు హాజరయ్యారు. వీరిలో 120 మంది మహిళలు కూడా ఉన్నారు.

ప్రదాని ఇరవై సూత్రాల ఆర్థిక కార్యక్రమానికి సభ మద్దతు ప్రకటించింది. పానీయాన్ని అభివృద్ధి విరోధకతత్వాన్ని విద్యార్థి, యువజనులు సంఘటితంగా ఎదుర్కోవాలని వేరొక తీర్మానంలో సభలు సూచించాయి. పేక్ ముజీబ్ దారుణహత్యను గర్హిస్తూ, అమెరికా గూఢచారి సంస్థ చర్యలను మహాసభలు వేరొక తీర్మానంలో ఖండించాయి. ఈ తీర్మానాలను శ్రీ టి. వి. చౌదరి, ఎ. వుల్లారెడ్డి, వి. కిశోర్ ప్రభృతులు ప్రతిపాదించారు.

మహాసభలు విజయవంతం కావాలని కోరుతూ ఉపరాష్ట్రపతి శ్రీ బి. డి. జెట్టి, సి. పి. ఐ. అధ్యక్షులు శ్రీ డాంగే, రాజ్యసభ ఉపాధ్యక్షులు శ్రీ బి. మురహరి ప్రభృతులు తమ సందేశాలు పంపారు.

మహిళల ఊరేగింపు

వరకట్నం, బాల్య వివాహాలవంటి మూఢాచారాలు నశించాలని నినాదాలిస్తూ రాష్ట్ర యువజనసమాఖ్యకు చెందిన దాదాపు 400 మంది యువతులు నిన్నఇక్కడ ఒక ఊరేగింపు జరిపారు. శ్రీమతి విజయలక్ష్మి, శ్రీమతి జ్యోత్స్న, కుమారి పావని, కుమారి అరుణ,కుమారి శైలజ ప్రభృతులు ఈ ఊరేగింపునకు నాయకత్వం వహించారు.

ప్రభుత్వోద్యోగాలలో స్త్రీలకు 25 శాతం కేటాయింపు ఉండాలని, వ్యభిచారాన్ని నిర్మూలించి వారికి ఉపాధి కల్పించాలని, అశ్లీల సాహిత్యాన్ని నిషేధించాలని, స్త్రీ విద్యకు హెచ్చు అవకాశాలు కల్పించాలని గ్రామీణ హరిజన, గిరిజన మహిళలకు దూస్తామలదొర్జన్యాలనుండి రక్షణ కల్పించాలని, ప్రతి జిల్లా కేంద్రంలోను మహిళా హాస్టళ్ళను తెరవాలని పది అంశాలతో కూడిన మెమొరాండాన్ని వారు ముఖ్యమంత్రికి సమర్పించారు.

మహిళా సంవత్సర ఉత్సవాలకు సన్నాహాలు

విశాఖపట్టణం, సెప్టెంబర్ 5

అంతర్జాతీయ మహిళా సంవత్సర ఉత్సవాల నిర్వహణకు విశాఖ జిల్లా స్థాయిలో ఏర్పాటైన సంఘ సమావేశం మొన్న అసిస్టెంటు కలెక్టర్ కుమారి సుజాతారావు అధ్యక్షతన ఇక్కడ జరిగింది. 75 వేల విలువైన ఒకప్రెస్, 82 వేల జరిదైన బట్టల మిల్లు ఏర్పాటు చేయడానికి సమావేశం పథకాలు సిద్ధం చేసింది.

పరిశ్రమలశాఖ అసిస్టెంటు డైరెక్టర్ శ్రీ జి.కె.పి. ముకుందరావు శ్రీలక్ష్మీపురం ఉపాధి పథకాలను గురించి వివరించారు. పట్టణంలోని వివిధ మహిళా సంఘాలు, ప్రతినిధులు హాజరైన ఈ సమావేశంలో కుమారి కె. వజ్రవతి సభికులకు స్వాగతం చెప్పారు.

మహబూబ్‌నగర్‌కు సత్వర మెయిలు సర్వీసు

మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 5

మహబూబ్‌నగర్ జిల్లా స్థాయిలో ఇక్కడ ఏర్పాటుచేసిన సత్వర మెయిలు సర్వీసుకు కలెక్టర్ సతీమణి శ్రీమతిలక్ష్మీ కాళీ పాండ్యన్ ప్రారంభోత్సవంచేశారు.

పోస్టాఫీసు సూపరింటెండెంటు శ్రీ యస్. యస్. వారి ప్రసంగిస్తూ ఈ సత్వర మెయిలు సర్వీసు పద్ధతిని ఏర్పాటు చేయడంవల్ల కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించారు.

శ్రీ సందేశాధికారి శ్రీమతి లలిత ప్రసంగించారు.పోస్టుమాస్టర్ శ్రీ శ్రీరామ మూర్తి వందన సమర్పణ చేసారు.

బలహీన వర్గాల సంక్షేమానికి కృషి

విద్యావంతులకు జనార్దనరెడ్డి సూచన

వరంగల్, సెప్టెంబర్ 5 (పి.టి.ఐ)

విద్యవలన విజ్ఞానంతోపాటు మానవతా దృష్టికూడా ఏర్పడినప్పుడే అవిద్యకు సార్థకత ప్రయోజకత్వం ఉంటుందని జిల్లాపరిషత్తు అధ్యక్షులు శ్రీ వి. జనార్దనరెడ్డి చెప్పారు.

విద్యాపరిశోధన శిక్షణరాష్ట్రమండలి వారిచే రాష్ట్రవ్యాప్తంగా ఈ సంవత్సరం నిర్వహిస్తున్న ఆర్థికకార్యక్రమానికి జిల్లా స్థాయిలో ఇటీవల జరిగిన సమావేశానికి ఆయన ప్రారంభోత్సవం చేస్తూ ప్రతివ్యక్తికి అతనికుటుంబానికి కావలసిన కనీస అవసరాలైన తిండి, బట్ట, ఇల్లు సమకూర్చుకోవడానికి విద్యను ఒక సాధనంగాఉపయోగించుకోవాలని,విద్యావంతులైన ప్రతివారు సమాజంలో అన్నిరకాల దోపిడీలకు గురిఅవుతున్న పేదవారిని, బలహీనులను రక్షించడానికి ప్రయత్నించే దృక్పథం పెంచుకోవాలని కోరారు.

విద్యా ప్రమాణాలను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం చేపట్టిననూతనపథకాలతో సత్ఫలితాలు కలగాలంటే ఉపాధ్యాయులు కృషి ఎంతైనా అవసరమని ఉపాధ్యాయులు దీనిని ఒక సవాలుగా స్వీకరించి తమ విధులను సక్రమంగా నిర్వర్తించాలని ఆయన కోరారు. ఈ పథకాలకు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కూడా సహకరించాలని ఆయన కోరారు.

విద్యా ప్రమాణాలను విస్తరించడానికి బదులు ప్రస్తుతం ఉన్నవిద్యాప్రమాణాలను పెంచుగుపరచుకోవడాన్ని ప్రదర్శించాలని ఆయన చెప్పారు.

జిల్లాపరిషత్తు కార్యదర్శి శ్రీ రామకుంద్రారెడ్డి ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

తెల్లుపు ఆయింట్‌మెంట్
బి-టెక్స్
తామర, దురద, కురుపులు, గజ్జి, మొటిమలు, పుండ్లు, చలితో చెయ్యి కాలు పగుళ్లకు, బుంగపుళ్ల దేహముమీద గాయములకు వాడినచో అతి తప్పక నయమగును
తయారీదారులు: మహాలక్ష్మి మెడికేట్, హైదరాబాద్

తలనొప్పా?
డాక్టర్లు సిఫారసు చేసే బాధానివారక పదార్థాలను అనాసిన్ అధికంగా కలిగియున్నది. అందుకే అనాసిన్ సత్వరం నివారిస్తుంది.

బలీయమైనది—అనాసిన్ ప్రపంచమంతటా ఎక్కువ మంది డాక్టర్లు సిఫారసు చేసే బాధా నివారక పదార్థాలను ఎక్కువగా కలిగియున్నది. అనాసిన్ బాధల నుంచి సత్వర నివారణ కలిగిస్తుంది.
విశ్వసనీయమైనది—అనాసిన్ విశ్వసనీయమైన, డాక్టరు ఇచ్చే మందుల మిశ్రమం వంటిది. అందువల్లనే శ్రీ రాజన్ వలె లక్షలాది ప్రజలు అనాసిన్‌ను నమ్ముతారు.
నొప్పులు, జలుబులు పూవలన నొప్పులు తలనొప్పి, పోటునొప్పి, కండరాల నొప్పి మరియు పంటి నొప్పికి బాగా పనిచేస్తుంది.
బలీయమైన మరియు విశ్వసనీయమైన
అనాసిన్
భారతదేశపు ఎక్కువ జనప్రియమైన నొప్పినివారిణి
Regd. User of TM : Geoffrey Manners & Co. Ltd. A7-2/75



మా విశ్వాసే మా ఉత్పాదనల నాణ్యతకు నిదర్శనం.
ప్రపంచంలో అకురాళ్ళను తయారుచేసే నొప్పు ఫ్యాక్టరీలో మాది ఒకటిగా గుర్తింపబడటానికికూడా ఆ విశ్వాసే కారణం. అదే విశ్వాసి మా ఉత్పత్తి మొత్తములో 60 శాతమునకు పైగా ఎగుమతి చేసేందుకు తోడుతోంది.
ప్రతి ఒక్క పనికీ
ఓ అనువైన జె.కె. ఆయారాలు లభిస్తుంది!
సోల్ సెల్లింగ్ ఏజెంట్లు:
ఇంపెక్స్ (ఇండియా) లిమిటెడ్
జె.కె. బిల్డింగ్, వెల్లార్డ్ ఎస్టేట్, బొంబాయి-400 003
AIYARS-JKS. 1 TL

ANNOUNCEMENT REGARDING THE ISSUE OF 4,20,000 EQUITY SHARES OF RS. 10/- EACH FOR CASH AT PAR

HOTEL BANJARA LIMITED
(Incorporated under The Companies Act, 1956)
Regd. Office: Road No. 13, Banjara Hills, Hyderabad 500 034.

THIS IS ONLY AN ANNOUNCEMENT AND NOT A PROSPECTUS

Persons interested in full details may obtain copies of the Prospectus and Application Forms from the Company's Registered Office, the Underwriters, Brokers, Managers and any of the Bankers to the Issue.

An application has been made to the Hyderabad and Bombay Stock Exchanges for permission to deal in and for an official quotation for the Equity Shares of the Company.

HISTORY OF PROJECT
The Company was incorporated on 26th July, 1971 as a Private Limited Company. On the 29th November 1973, the Company was converted into a Public Limited Company. The Company, in technical collaboration with Holiday Inns, Inc., U.S.A. is setting up a Five-Star Luxury Hotel, carrying the Holiday Inn name at Banjara Hills in Hyderabad at a total cost of Rs. 189 lakhs. The Project has made considerable progress and the Hotel is expected to be ready for occupation by September 1976.

TECHNICAL COLLABORATION
The Company has entered into a collaboration agreement with Holiday Inns, Inc., Holiday City, Memphis, Tennessee, USA which has grown to be the largest hotel chain in the world. Holiday Inns have come to symbolise the finest in comfort and hospitality in the hotel industry all over the world. They are located throughout the world spanning U.S.A., Europe, Africa, Asia and the Far East to Australia. Today there are 1,700 hotels providing more than 2,50,000 rooms all over the world.

As on 22nd March 1974, Holiday Inns, Inc. entered into a committment agreement with the Company which provides for the issuance of Holiday Inns, Inc's licensing contract (Collaboration Agreement) upon the construction and opening of the Company's Hotel in accordance with Holiday Inns standards.

The Collaboration Agreement with Holiday Inns, Inc. has been approved by the Government of India vide their letter No. FC : 351(74)/171(74) dated the 18th/21st December, 1974.

PROSPECTS & PROFITABILITY
Hyderabad, the fifth largest city in India has a long historic background. It is well connected with all parts of India by air, rail and road. The architecture of Hyderabad, a blend of Hindu and Muslim culture, is one of the major attractions for the foreign tourists. Today in the absence of standard hotel accommodation at Hyderabad, tourist groups find it difficult to visit Hyderabad. With the commissioning of this Hotel in Hyderabad, which will be the first Five-Star Hotel, it is expected that the tourists will increasingly flow into Hyderabad. Further the Hotel by virtue of its association with Holiday Inns will have three-fold benefits, namely :
1) Advertising and Publicity all over the world.
2) Link with the Holidex reservation system,
3) Operating under the chain well known to international travellers.

Based upon estimates, the Hotel is expected to earn an adequate profit from the second year of its operation and would be in a position to declare a dividend to the shareholders after transfer of required funds to reserve and debt servicing.

BOARD OF DIRECTORS
SRI RAJA PANNALAL BANSILAL PITTIE
S/o Sri Bansilal Pittie, 'Moti Bhavan', Somajiguda, Hyderabad 500 004. (Chairman)
Director of : Andhra Pradesh Paper Mills Ltd., Nizam Sugar Factory Ltd., Sirpur Paper Mills Ltd., and other Companies.

SRI A. NAGESHWARA RAO
S/o Late Sri Venkatraman, 'Annapurna', Road No. 1, Banjara Hills, Hyderabad 500 004.
Director of : Sahayak Finance & Investment Corpn. Ltd., and other Companies.

SRI T. RAJAGOPAL REDDY
S/o Sri Babu Reddy, 6-3-1089/A, 4, Somajiguda, Hyderabad 500 004.

SRI R.N. SHETTY
S/o Late Sri Nagappa Shetty, 1-1-Chikkadpally, Nagar, Hyderabad.
Director of : Naveen Mechanised Construction Co. (Pvt.) Ltd., and other Companies.

SRI M.V. GOPINATH
S/o Late Sri G.A. Manjaiya, 'Lakshmi Niwas', Shanti Nagar, Bangalore 560 027.
Director of : Guruprasad Hotels Pvt. Ltd.,

SRI C.P. KHEMKA
S/o Late Sri Rameshwarlal Khemka, 9, Rutland Gate, 6th Street, Nungambakkam, Madras 600 034.
Director of : Khemka & Co. (Agencies) Pvt. Ltd., Khemka Spares & Accessories Pvt. Ltd., Khemka Flour Mills Pvt. Ltd., Khemka Aviations Pvt. Ltd., Gears & Pinions Pvt. Ltd., Associated Excavators & Dodgers Pvt. Ltd., M.P. Flour Mills Pvt. Ltd. and Pankaj Dilip Pvt. Ltd.

SRI GHEVARCHAND JAIN
S/o Late Sri Hirachand, 9, Entrenchment Road, Marredpally, Secunderabad. (Managing Director)
Managing Director of : Autofin Ltd.

SHARE CAPITAL

A. Authorised :		
10,00,000	Equity Shares of Rs. 10/- each	Rs. 1,00,00,000
B. Issued, Subscribed & Paid Up :		
2,80,000	Equity Shares of Rs. 10/- each subscribed by and allotted as fully paid up at par to the promoters, directors, their friends, relatives and associates	28,00,000
C. Present Issue :		
4,20,000	Equity Shares of Rs. 10/- each	42,00,000

TERMS OF PAYMENT
On Application — Rs. 2.50 per share.
On Allotment — Rs. 2.50 per share.
The balance amount will be payable in one or more calls. At least 14 days notice shall be given by the Company for payment of each call.

BANKERS TO THE COMPANY
Vijaya Bank Limited
Mahatma Gandhi Road, Secunderabad.

AUDITORS
M/s. Sharma & Sastri
Chartered Accountants,
8568/3, M.G. Road, Secunderabad.

REGISTRARS TO THE ISSUE
Milan Investments Private Ltd.
Bhupen Chambers, Dalal Street, Fort, Bombay 400 023.

TECHNICAL COLLABORATORS
M/s. Holiday Inns, Inc.,
Holiday City, Memphis, Tennessee, U.S.A.

UNDERWRITERS TO THE ISSUE
Out of the public issue of 4,20,000 Equity Shares, 4,00,000 Equity Shares have been underwritten as follows:

Name of Institution	Nominal value of Equity Shares underwritten (Rs. in lakhs)
1. Industrial Finance Corporation of India (IFCI) Bank of Baroda Bldg., 16, Parliament Street, New Delhi 110 001.	7.50
2. Industrial Development Bank of India (IDBI) New India Centre, 17, Cooperage, Bombay 400 001.	7.50
3. The Industrial Credit & Investment Corporation of India Ltd. (ICICI) 163, Backbay Reclamation, Bombay 400 020.	5.00
4. Andhra Pradesh Industrial Development Corporation Ltd. (APIDC) Fateh Maidan Road, Hyderabad 500 004.	5.00
5. Vijaya Bank Limited 2, Residency Road, Bangalore 560 025.	5.00
6. Andhra Pradesh State Financial Corporation (APSFC) 5-6-194, Chirag Ali Lane, Hyderabad 500 001.	3.00
7. Champaklal Devidas Bhupen Chambers, Dalal Street, Fort, Bombay 400 023.	7.00
	40.00

In the opinion of the Directors, the resources of the underwriters are sufficient to discharge their respective underwriting obligations.

BROKERS TO THE ISSUE
Ahmedabad
Champaklal Bhailal Chokshi, Manek Chowk, Near Share Bazar, Ahmedabad 380 001.
Bangalore
M. Nanjappaiah Jahgirdar, 205, Cavalry Road, Bangalore 560 042.
Bombay
Champaklal Devidas, Bhupen Chambers, Dalal Street, Fort, Bombay 400 023.
D.S. Purbhoodas & Co., Stock Exchange Bldg., Apollo Street, Fort, Bombay 400 023.
Lewis & Jones, Bank of Baroda Bldg., Apollo Street, Fort, Bombay 400 023.
